నమస్తే తెలంగాణ
Telangana Today

# నిపుణ

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, మంగళవారం 03 సెప్టెంబర్ 2024
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna


# బ్రిటిష్ వ్యతిరేక పోరు.. 'తెలంగాణ' హోరు

**భారతదేశ జాతీయోద్యమంలో తెలంగాణ**

భారతదేశంలో జరిగిన జాతీయోద్యమంలో తెలంగాణ లేదా హైదరాబాద్ జాతీయోద్యమం భాగమే అయినా ఇక్కడి జాతీయోద్యమానికి స్థానికత కారణం, ప్రత్యేకత, పరిమితి, నేపథ్యమూ ఉంది. ఈ దృష్ట్యానే బ్రిటిష్ ఇండియా జాతీయోద్యమానికి, తెలంగాణ జాతీయోద్యమానికి తేడా ఉందనే విషయాన్ని గమనించవచ్చు. ఇక్కడ భూస్వామ్య వ్యతిరేక, నిజాం రాచరిక వ్యతిరేక ఉద్యమం, వికాసోద్యమం, బ్రిటిష్ వ్యతిరేక ఉద్యమం జమిలిగా సాగడమే ఆ ప్రత్యేకత.

**భారత తొలి స్వాతంత్ర్య సమరం వహాబీ ఉద్యమం**

- ఉత్తర భారతదేశంలో ముస్లింలలో సాంఘిక సంస్కరణలను తీసుకురావడానికి వారి రాజకీయ ప్రయోజనాలు సాధించడానికి ప్రారంభమైన గొప్ప ఉద్యమం వహాబీ ఉద్యమం. క్రమంగా పంజాబ్‌లో సిక్కుల ప్రభుత్వం, దేశంలో ఇంగ్లిష్ ప్రభుత్వం పోవాలనే లక్ష్యాలుగా నడిచింది. ఈ ఉద్యమం 1838లో హైదరాబాద్‌కు వ్యాపించింది.
- దీనికి హైదరాబాద్‌లో నాయకత్వం వహించింది ముబారిజ్ ఉద్దౌలా. ఇతడు 4వ నిజాం నాసిరుద్దౌలా సొంత సోదరుడు. దీన్ని బట్టి ఇతణ్ని తెలంగాణలో తొలి స్వాతంత్ర్య సమరయోధుడిగా భావించవచ్చు. తెలంగాణలో బ్రిటిష్ వ్యతిరేక ఉద్యమం లేదనేవారికి ఇది ఒక సమాధానం. నిజానికి 1857 సిపాయిల తిరుగుబాటు దీనికి నాందీ వాచకంగా భావించవచ్చు.

**1857 సిపాయిల తిరుగుబాటు–తెలంగాణలో తిరుగుబాట్లు**

- 1857 సిపాయిల తిరుగుబాటు సమయంలో హైదరాబాద్ అట్టుడికిపోయింది. ఈ అలజడి సిపాయి తిరుగుబాటు ప్రభావంతో పాటు 1800ల నుంచి రగులుతున్న బ్రిటిష్ వారు కైవసం చేసుకోవడం, ఇక్కడి వహాబీ ఉద్యమ నాయకుడు ముబారిజ్ ఉద్దౌలా 1845లో జైలులో చనిపోవడం, ఒక క్రిస్టియన్, ఇస్లాంని విమర్శించినందు వల్ల బొల్లారం కాంటింజెంట్ సైన్యంలో 1855లో అలజడి చెలరేగి బ్రిగేడియర్ మెకంజీ మీద దాడి జరగడం వంటి వన్నీ కారణాలే.
- ఢిల్లీలో పెల్లుబికిన యుద్ధ వార్తలు హైదరాబాద్‌లో గొప్ప ఉద్వేగాన్ని సృష్టించాయి. దీనికి తోడు జమేదార్ చీదాఖాన్ సిపాయిలతో హైదరాబాద్‌లో అడుగు పెట్టగానే అరెస్ట్ చేయడం మరింత ఉద్రిక్తతలకు కారణమైంది.
- ఈ అలజడుల్లో భాగంగా జమేదార్ తుర్రేబాజ్ ఖాన్, మౌల్వీ అల్లా ఉద్దీన్ నాయకత్వంలో 500 మంది రోహిల్లాలు కోఠి మీద (బ్రిటిష్ రెసిడెంట్ నివాస భవనం) 1857, జూలై 17న దాడి చేశారు. ఈ దాడిలో వీళ్లు వీరోచితంగా తెల్లవారు జామున నాలుగు గంటల వరకు పోరాడినా ఫలితం దక్కలేదు. అతికష్టం మీద తుర్రేబాజ్ ఖాన్‌ను అరెస్టు చేశారు.
- అనంతరం జరిగిన విచారణలో తుర్రేబాజ్ ఖాన్ ఉదాత్తంగా జవాబులిచ్చాడు. రెసిడెన్సీ మీద దాడికి తానే పూర్తి బ్యాధుణ్ని అని, తన అనయాస బుద్ధాఖాన్‌తో సహా ఏ రోహిల్లాలు తనను అనుసరించలేదని, మౌల్వీ అల్లా ఉద్దీన్‌తో కలిసి దాడి నిర్వహించలేదని అసలు అతనెవరో తనకు తెలియదని దాడి బాధ్యతను మొత్తం తన మీదే వేసుకున్నాడు.
- బ్రిటిష్ వాళ్లను భారతదేశం నుంచి తరిమి వేయడానికి మతవిశ్వాసంతో తిరుగుబాటు చేశానని ప్రకటించాడు. అనంతరం అతనికి జీవిత ఖైదు విధించడం, జైలు నుంచి తప్పించుకోవడం తిరిగి పట్టుబడటం, బ్రిటిష్ సైనికులు అతణ్ని దారుణంగా కాల్చి చంపి శవాన్ని సంకెళ్లతో బహిరంగ స్థలంలో వేలాడదీయడం హైదరాబాద్ ప్రజల్ని కలిచివేసింది.
- ఖాన్‌తో పాటు కోఠి మీద దాడి చేసిన మరో వీరుడు సూఫీ తత్వవేత్త మత ప్రచారకుడు అయిన మౌల్వీ అల్లా ఉద్దీన్ తప్పించుకుని పోగా అరెస్ట్ చేసి జీవిత ఖైదు విధించి జూలై 28న తరలించారు. దేశ స్వాతంత్ర్యం కోసం 25 ఏళ్లు జైల్లోనే మగ్గి 1884లో మరణించాడు.
- బ్రిటిష్ కంటింజెంట్ సైన్యం 1858 సంవత్సరం మొత్తం రోహిల్లా తిరుగుబాట్లను అణిచివేస్తున్న సమయంలోనే రంగారావు, రాజా దీప్‌సింగ్‌తో పాటు 1000 మంది సైన్యాన్ని సమకూర్చుకుని పెద్ద ఎత్తున తిరుగుబాటుకు మరో స్వాతంత్ర్యాభిలాషి సప్దరుద్దౌలా పథక రచన చేశాడు. ఇది కార్యరూపం దాల్చకముందే ఆంగ్లేయులు వీరిని అరెస్ట్ చేశారు. సప్దరుద్దౌలాకు జీవితఖైదు విధించి ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. అందువల్ల ఆంగ్లేయులతో పాటు వారికి వత్తాసు పలికిన సాలార్‌జంగ్ మీద కూడా ప్రజలు కసిని పెంచుకున్నారు.
- బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయాల్సిందిగా నిజాంను డిమాండ్ చేస్తూ మసీదుల మీద నినాదాలు వెలిశాయి. ప్రవక్త అండగా ఉంటాడు భయపడొద్దు. భయపడితే గాజులు తొడుక్కుని 'ఇంట్లో కూర్చో' అని నినదించినారు. మక్కామసీదులో గుమికూడిన ప్రజలు చీదాఖాన్‌ని అతని అనయాయుల్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
- 1859, మార్చి 15న గవర్నర్ జనరల్ తరపున కల్నల్ డేవిడ్సన్ నిజాంకు కానుక ఇవ్వడానికి వెళ్లి సాలార్‌జంగ్‌తో తిగిరి వస్తుండగా రోహిల్ఖండ్‌తో తిరిగి వస్తుండగా రోహిల్ఖండ్ పఠాన్ జహంగీర్ ఖాన్ వీరిద్దరి మీద దాడి చేశాడు.
- ఆ ఘర్షణలో గాయపడిన జహంగీర్‌ఖాన్ ప్రాణాలు కోల్పోయాడు. (మళ్లీ 1868, జనవరి 27న మరోసారి సాలార్‌జంగ్ మీద దాడి జరిగింది. ప్రజలకు బ్రిటిష్ అనుకూల సాలార్‌జంగ్ పట్ల ఉన్న వ్యతిరేకతకు నిదర్శనం ఇది). బ్రిటిష్ వారి పట్ల శతృత్వం వహించిన అజ్మత్‌జంగ్, మీర్దాచంద్, బాజ్‌ఖాన్, మౌల్వీ ఇబ్రహీంలు జైలు పాలయ్యారు.
- నిర్మల్ వద్ద 1860లో రాంజీగోండు నాయకత్వంలోని 300 మంది గోండులతో కలిసి 200 మంది రోహిల్లాలు ప్రభుత్వంతో నిర్మల్ వద్ద తలపడ్డారు. ఈ యుద్ధంలో తిరుగుబాటుదారులు అనేక మంది ప్రాణాలు కోల్పోయినారు.
- 1860 నాటికి ఈ తిరుగుబాట్లను ప్రభుత్వం అణచివేయగలిగినా 1879 వరకు బ్రిటిష్ వ్యతిరేకత వ్యక్తమవుతూనే వచ్చింది. 1879 నుంచి బ్రిటిష్ వ్యతిరేకత మరో రూపాన్ని సంతరించుకుంది.
- ఆకస్మిక చిన్న చిన్న తిరుగుబాట్ల రూపంలో కాకుండా ఆ వ్యతిరేకత విస్తృతంగా ప్రజానీకంలోకి వెళ్లింది. అది ఆధునిక జాతీయ రూపాన్ని సంతరించుకుంది. దీనికి కొందరు ముస్లిం మేధావులు తాత్విక, బౌద్ధిక ప్రాతిపదికను సిద్ధం చేశారు. వీరి కృషిని కూడా జాతీయోద్యమంలో భాగంగానే చూడాల్సి ఉంటుంది.




## స్వదేశీ ఉద్యమం

- 1900లో వికార్ ఉల్ ఉమ్రా స్థానంలో మహారాజ కిషన్‌పర్షాద్ ప్రధానమంత్రి అయ్యాడు. అదే సంవత్సరం హైదరాబాద్ నుంచి మన్మాడ్‌కు మీటర్ గేజ్ ఏర్పడి బొంబాయి ప్రెసిడెన్సీతో సంబంధాలు ఏర్పడ్డాయి.
- 1902లో లార్డ్ కర్జన్ బీరార్ ఒప్పందం మీద సంతకం చేసిండు. ఈ ఒప్పందం జరిగిన తీరు హైదరాబాద్ ప్రజలకు ఆగ్రహావేశాలు తెప్పించింది. దీంతో బ్రిటిష్ ఇండియాలో 1905లో లార్డ్ కర్జన్ హైదరాబాద్‌కు వచ్చి బీరార్ ఒప్పందం జరిగిన తీరు బ్రిటిష్ ప్రభుత్వం మీద ప్రజల్లో ఆగ్రహావేశాలను కలిగించింది. బ్రిటిష్ ఇండియాలో ప్రారంభమై స్వదేశీ ఉద్యమాన్ని ఈ నేపథ్యంలో హైదరాబాద్ ఎంతో ఉత్సాహంతో ఆహ్వానించింది.
- ఇంగ్లీషు వారి వ్యాపారాల వల్ల తెలంగాణలోని అనేక చేతి వృత్తులు, కుటీర పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతినడం ఈ ఆహ్వానానికి ఒక కారణమైంది. అట్లా అఘోరనాథ్, ముల్లా అబ్దుల్ ఖయ్యూం మొదలగువారు 1905లో స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభిచారు.
- 1906–1907లో స్వదేశీ సభలు, సమావేశాలు జరిగాయి. విదేశీ వస్తువులను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఆర్యసమాజ్, గణేష్ ఉత్సవ్, ఇతర సంఘాల ద్వారా స్వదేశీ ఉద్యమం వ్యాపించింది. సావర్కర్ సోదరుల విప్లవాత్మక కార్యకలాపాలు హైదరాబాద్‌ను ప్రభావితం చేశాయి. ఆ ప్రభావంతో హైదరాబాద్ విద్యార్థి అయిన బారిస్టర్ శ్రీకృష్ణ సావర్కర్ అనుయాయి అయ్యాడు.
- 1908, జూలైలో తిలక్‌కు ఆరేళ్ల జైలు శిక్ష విధించడంతో ప్రతిచర్యగా నాసిక్ జిల్లా కలెక్టర్ జాన్సన్ హత్య జరిగింది. ఈ రెండు సంఘటనల ప్రభావం హైదరాబాద్ మీద గణనీయంగా ప్రభావం చూపించింది. స్వదేశీ ఉద్యమంలో పాల్గొన్న అనేక మంది ఉద్యోగుల మీద సంస్థల మీద ప్రభుత్వం చర్యలు తీసుకుంది.
- 1914లో మొదటి ప్రపంచ యుద్ధం మొదలైంది. ఈ కాలంలో స్వదేశీ ఉద్యమం విస్తృత ప్రజాభిమానంతో కొనసాగింది. దీనితో ప్రయివేటు విద్యాసంస్థలు నెలకొల్పడం మొదలైంది. ఇవి రాజకీయ చైతన్యం పెరగడానికి దోహదం చేశాయి.
- స్వదేశీ ఉద్యమం ఉపన్యాసాలు, ఊరేగింపులు, భజన మండళ్లు, సంస్థలు, జాతీయోద్యమ నాయకుల పుస్తకాలు, బొమ్మల ప్రచురణ నాయకులు బొమ్మలు దోతులమీద, అగ్గిపెట్టెల మీద, లాకెట్లమీద, గుండీల మీద ముద్రించడం అనే వివిధ రూపాల్లో కొనసాగింది. వ్యాపారవేత్తలు కూడా స్వచ్ఛందంగా విరాళాలు వసూలు చేసి ఉద్యమానికి సహకరించినారు.
- ఈ క్రమంలోనే మహబూబ్‌నగర్ లాంటి చోట్ల భజన మండలులు ప్రారంభమై ప్రతి వారం భజనలు జరిపేవారు. అనేకమంది ప్రభుత్వ ఉద్యోగులు ఈ మండళ్లలో సభ్యులుగా ఉండేవారు.
- ఈ మండళ్లు స్వదేశీ ఉద్యమాన్ని, ప్రభుత్వ వ్యతిరేకతను ప్రచారం చేయడంతో తొందరలోనే ప్రభుత్వం వీటిని మూసివేసింది. హైదరాబాద్‌లో ఫర్ట్ అఫ్రోజ్ అనే మరొక సంస్థ ప్రారంభమైంది. స్వదేశీ వస్త్రాలు తినుబండారాల దుకాణాలు తెరవాలని కరపత్రాలు విడుదల చేసింది. ప్రజలు స్వదేశీ వస్తువులను మాత్రమే వాడాలని విజ్ఞప్తి చేసింది. ఇది ఏడు సంవత్సరాలు నడిచిన తరువాత నాసిక్ కలెక్టర్ హత్యతో మూసివేయబడింది.
- మహబూబ్ నగర్ జిల్లా నారాయణ పేట్ లాంటి చోట్ల కూడా విద్యావంతులు సమావేశమై స్వదేశీ గురించి చర్చించుకునేవారు. ఇలాంటి మీటింగులు పెట్టిన ఉద్యోగస్తుల్ని బదిలీ చేసి శిక్షించినా స్వదేశీ ఉద్యమం ఆగలేదు.
- ఈ విధంగా రాష్ట్రమంతటా దేశభక్తి భావం వ్యాప్తించింది. ఫలితంగా అంజుమన్ ఇక్వాన్–సఫా అనే సంస్థ ఏర్పడింది. 1918లో హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ ఏర్పడింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం రాష్ట్రంలో రాజకీయ చైతన్యం తేవడంలో ప్రముఖ పాత్ర నిర్వహించింది.
- ఖిలాఫత్ ఉద్యమ ప్రభావం కూడా హైదరాబాద్ మీద బాగానే ప్రసరించింది. వివేక వర్ధని హైస్కూల్‌లో 16–3–1920, 20–3–1920 తేదీల్లో జరిగిన సభలకు 15–20వేల మంది ప్రజలు మతాలకతీతంగా హాజరు కావడం, జనగామ, మెదక్, కరీంనగర్ ప్రాంతాల్లో కూడా సభలు జరగడం ఖిలాఫత్ ఉద్యమ ప్రభావానికి నిదర్శనం.
- బారిస్టర్ అస్గర్, అస్కరిహసన్, ఖరీఉజ్జమాన్, మహమ్మద్ ముర్తుజా, హుమాయన్, ముర్తుజా, పండిత కేశవరావు, రాఘవేంద్రరావు శర్మ మొదలుగువారు ఈ ఉద్యమాన్ని నడిపిన వారు. 1920లో గాంధీ చేపట్టిన శాసనోల్లంఘన సహాయ నిరాకరణ ప్రభావం కూడా తెలంగాణ మీద ప్రబలంగా పడింది.

## రాజకీయోద్యమాలు

- నిజాం నాసిరుద్దౌలా తమ్ముడు ముబారిజ్ ఉద్దౌలా హైదరాబాద్‌లో 'వహాబీ' ఉద్యమానికి నాయకత్వం వహించాడు. దేశంలో ఇది మొదటి బ్రిటిష్ వ్యతిరేక జాతీయోద్యమం, తెలంగాణలో మొదటి రాజకీయోద్యమం. అనంతరం 1855లో బొల్లారం (హైదరాబాద్) కంటింజెంట్ సైన్యంలో అలజడి జరిగింది.
- బ్రిగేడియర్ మెకంజీ మీద దాడి జరిగింది. ఎప్పటి నుంచో కంటింజెంట్ సైన్యంలో రగులుతున్న బ్రిటిష్ వ్యతిరేకత ఇలా వ్యక్తం అయింది. ఆధునికత పాటే హైదరాబాద్‌లోను దేశంలోను బ్రిటిష్ వ్యతిరేకత మసులుతూ వచ్చింది.
- హైదరాబాద్ రాజ్యంలో బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాట్లు జరగడానికి 1857 సిపాయి తిరగుబాటు ప్రభావంతో పాటు స్థానిక కారణాలు ఉన్నాయి. నిజాం సైన్యాన్ని నియంత్రించడానికి రెసిడెంట్ తమకు అనుకూలమైన వారిని నియమించడం, సైన్యంలో ఉన్న అరుబ్బుల, రోహిల్లాల ప్రాధాన్యాన్ని తగ్గించడం, వహాబీ ఉద్యమకారుడు ముబారిజుద్దౌలా 1854లో జైలులో మరణించడం, 1853 ఒప్పందంతో బీరార్, రాయచూర్, హుస్నాబాద్‌లను కైవసం చేసుకోవడం, సాలార్‌జంగ్ బ్రిటిష్‌కు అనుకూలంగా వ్యవహరించడం ఆ కారణాలు.
- ప్రథమ భారత స్వాతంత్ర్య సమరంలో భాగంగా హైదరాబాద్‌లో తుర్రేబాజ్ ఖాన్ మౌల్వీ అల్లాఉద్దీన్‌ల నాయకత్వంలో తిరుగుబాటు జరిగింది. (ఈ తిరుగుబాటు సందర్భంలో దక్షిణ భారత్, కోస్తా, రాయలసీమ మౌనంగా ఉండిపోయిన విషయం గమనార్హం)
- సురపురం సంస్థానాధిపతి రాజా వేంకటప్పయ్య తిరుగుబాటు(1858) అదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో రోహిల్లాల తిరుగుబాటు, గోండు నాయకుడు రాంజీ గోండు తిరుగుబాటు (1860), పట్వారీ రంగారావు, రాజాదీప్‌సింగ్, సప్దరుద్దౌలా తిరుగుబాటు ప్రయత్నం (1859) బ్రిటిష్ వారికి అనుకూలంగా ఉన్నందుకు 1859లో సాలార్‌జంగ్, రెసిడెంట్ డేవిడ్సన్‌ల మీద జహంగీర్‌ఖాన్ కూకట్‌పల్లిలో అజామత్ జంగ్, మీర్దాచంద్ బాజీఖాన్ మౌల్వీ ఇబ్రహీంల దాడి, 1868లో సాలార్‌జంగ్ మీద మరోసారి దాడి, ఖమ్మం జిల్లాలో 1878–79లో జరిగిన గిరిజనుల తిరుగుబాటు వీటన్నింటినీ జాతీయోద్యమంలో భాగంగానే చూడాలి.
- 1885లో జాతీయ కాంగ్రెస్‌ను స్థాపించారు. దీనికి తెలుగువాళ్లతో పాటు, మరాఠీవాళ్లతో పాటు ముస్లింలు కూడా కీలకపాత్ర నిర్వహించారు. దీనికి ఇతరులతో పాటు ముల్లా అబ్దుల్ ఖయ్యూం వంటి వారు చేరి జాతీయోద్యమాన్ని పరిపుష్టం చేశారు.
- జాతీయ కాంగ్రెస్‌ను స్థాపించిన వెంటనే దీనిలో హైదరాబాద్ నుంచి అఘోరనాథ్, ముల్లా అబ్దుల్ ఖయ్యూం, రామచంద్ర పిళ్లై వంటి వారు చేరారు. 1888, అక్టోబర్ 21న సికింద్రాబాద్‌లో జరిగిన జాతీయ కాంగ్రెస్ సభకు రెండు వేలమంది హాజరయ్యారు. ఈ సభ నిర్వహణలో అఘోరనాథ్, ముల్లా అబ్దుల్ ఖయ్యూం, రామచంద్ర పిళ్లై కీలక పాత్ర పోషించారు.
- ఇవన్నీ హైదరాబాద్‌లో పెల్లుబికిన రాజకీయ చైతన్యానికి నిదర్శనం. 1896లో భీర్ జిల్లాలో బ్రిటిష్ వ్యతిరేక కుట్ర, బాబారావు సాహెబ్ 1898లో హైదరాబాద్‌కు వచ్చి బ్రిటిష్ వారిని భారత దేశం నుంచి వెళ్లగొట్టే ఉద్దేశంతో తిరుగుబాట్లకు సాయుధ చర్యలకు తెర లేపే పథకం, ఇతనికి హైదరాబాద్ ప్రభుత్వంలోని కిషన్‌రావు, దాజీసాహెబ్ సహాయకులుగా ఉండటం. ఇదే కాలంలో అనేక సంస్థలు క్లబ్బులు ప్రారంభించడం, ఇవి ప్రజా చైతన్యాన్ని తీర్చిదిద్దాయి.
- బాలాగంగాధర్ తిలక్ ప్రేరణతో 1897లో హైదరాబాద్‌లో మొదటిసారిగా గణేష్ ఉత్సవాలు జరిగినవి. ఈ ఉత్సవాలు ప్రజా చైనన్యానికి దోహదం చేయడం అనుకులాంశం కాగా, తర్వాతి కాలంలో 'హిందూ ముస్లిం'ల మధ్య స్పర్థకు కారణం కావడం ప్రతికూలాంశం.

'యోజన' సౌజన్యంతో..

**విద్య, ఉద్యోగ సమాచారం**

### యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో...

**యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 3
- పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్, ప్రాజెక్ట్ అసోసియేట్, ఫీల్డ్ వర్కర్
- దరఖాస్తు: ఈ–మెయిల్ ద్వారా
- చివరితేదీ: సెప్టెంబర్ 16
- వెబ్‌సైట్: https://uohyd.ac.in

### గిరిజన విశ్వవిద్యాలయంలో...

**ములుగులోని సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 6
- పోస్టులు: గెస్ట్ ఫ్యాకల్టీ (ఎకానమీ–3, ఇంగ్లిష్–3)
- అర్హతలు: కనీసం 55 శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టులో పీజీతోపాటు నెట్/జేఆర్ఎఫ్‌లో అర్హత సాధించి ఉండాలి.
- దరఖాస్తు: ఈ–మెయిల్ ద్వారా
- చివరితేదీ: సెప్టెంబర్ 12
- వెబ్‌సైట్: https://ssctu.ac.in

### సీసీఐ లిమిటెడ్‌లో...

**సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సీసీఐఎల్)లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 14
- పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్, డీజీఎం, సీనియర్ మేనేజర్, ఇంజినీర్
- విభాగాలు: ప్రొడక్షన్, మెకానికల్, మైనింగ్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: సెప్టెంబర్ 16
- వెబ్‌సైట్: https://www.cciltd.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం
- కరెంట్ అఫైర్స్ కోసం క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# గిర్‌గ్లానీ కమిషన్‌ను నియమించిన ఉద్దేశం?

**గ్రూప్స్ ప్రత్యేకం**
**తెలంగాణ ఉద్యమ చరిత్ర**

**ఆగస్టు 23 తరువాయి**



**24. తెలంగాణ ఉద్యమానికి మద్దతు తెలిపిన ముఖ్య నాయకులు, వారి పార్టీలను జతపరచండి**

| | |
|---|---|
| ఎ. వావిలాల గోపాలకృష్ణయ్య | 1. భారతీయ క్రాంతి దళ్ |
| బి. కొండ్రపాటి పట్టాభిరామయ్య | 2. స్వాతంత్ర్య పార్టీ |
| సి. గౌతు లచ్చన్న | 3. కమ్యూనిస్టు పార్టీ |
| డి. చరణ్ సింగ్ | 4. కాంగ్రెస్ పార్టీ |

1) ఎ–1, బి–2, సి–3, డి–4
2) ఎ–4, బి–3, సి–2, డి–1
3) ఎ–2, బి–3, సి–1, డి–4
4) ఎ–3, బి–2, సి–4, డి–1

**25. 1969 ఉద్యమం విఫలం అవడానికి కారణాలను గుర్తించండి.**

ఎ. రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాలు
బి. ప్రభుత్వ అణచివేత చర్యలు
సి. ముస్లిం వర్గాలు పూర్తిగా పాల్గొనకపోవడం
డి. తెలంగాణ వాదుల్లో ఆకాంక్ష బలంగా లేకపోవడం

1) ఎ, బి, సి 2) ఎ, బి, డి
3) బి, సి, డి 4) పైవన్నీ సరైనవే

**26. ఇందిరాగాంధీ ప్రకటించిన 5 పాయింట్ ఫార్ములా ప్రకారం కింది వాటిలో సరైనవి గుర్తించండి.**

ఎ. జంట నగరాల పోలీస్ నియామకాల్లో కేవలం తెలంగాణ వారికే అవకాశం
బి. పదోన్నతుల్లో స్థానిక నియమాలు అమలు చేయాలి
సి. ఉన్నత విద్యా సంస్థల్లో పెంచే అదనపు సీట్లలో అందరికీ అవకాశం
డి. ముల్కీ నియమాలు తహసీల్దార్ స్థాయి ఉద్యోగుల వరకు వర్తిస్తాయి

1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) పైవన్నీ సరైనవే

**27. 6 పాయింట్ ఫార్ములాకు సంబంధించి సరైనవి గుర్తించండి.**

ఎ. ముల్కీ నియమాలు, అంధ్రప్రదేశ్ రీజినల్ కమిటీ రద్దు
బి. హైదరాబాద్‌లో సహా రాష్ట్రంలోని అన్ని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి
సి. ఉద్యోగ వివాదాలకు సంబంధించి ట్రిబ్యునల్ ఏర్పాటు
డి. హైదరాబాద్‌లో సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు

1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) పైవన్నీ సరైనవే

**28. కింది పత్రికలను వాటి సంపాదకులను జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. జనధర్మ | 1. మాడభూషి శ్రీనివాసాచార్యులు |
| బి. నవశక్తి | 2. కొండ్రపాటి పట్టాభిరామయ్య |
| సి. సింధ్ రతన్ | 3. జటో మంగళ్ దాస్ గిర్‌గ్లానీ |
| డి. లీడర్ | 4. మునీర్ జమాల్ |

1) ఎ–4, బి–3, సి–2, డి–1
2) ఎ–2, బి–4, సి–3, డి–1
3) ఎ–3, బి–2, సి–4, డి–1
4) ఎ–1, బి–2, సి–3, డి–4

**29. 1969లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఖమ్మంలో ప్రారంభమైన దీక్షకు సంబంధించి సరైనవి గుర్తించండి.**

ఎ. అన్నాబత్తుల రవీంద్రనాథ్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాడు
బి. ఎమ్మెల్యేలు టీ పురుషోత్తమ రావు, రజబ్ అలీ దీక్షకు మద్దతునిచ్చారు
సి. ఖమ్మం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కవి రాజమూర్తి కూడా నిరాహార దీక్షలో పాల్గొన్నారు

1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి 4) పైవన్నీ సరైనవే

**30. తెలంగాణ ప్రజా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ దినోత్సవాలను జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. తెలంగాణ వంచన రోజు | 1. 1969, ఏప్రిల్ 22 |
| బి. తెలంగాణ పోరాట దినం | 2. 1969, ఏప్రిల్ 15 |
| సి. మహిళా దినం | 3. 1969, జూన్ 17 |
| డి. అమరుల దినోత్సవం | 4. 1969, మే 17 |

1) ఎ–4, బి–3, సి–2, డి–1
2) ఎ–3, బి–1, సి–2, డి–4
3) ఎ–1, బి–2, సి–3, డి–4
4) ఎ–2, బి–3, సి–4, డి–1

**31. కింది వాటిని కాలానుక్రమంలో అమర్చండి.**

ఎ. ప్రెసిడెన్షియల్ ఆర్డర్
బి. 6 సూత్రాల పథకం
సి. 5 సూత్రాల పథకం
డి. 8 సూత్రాల పథకం

1) ఎ, సి, బి, డి 2) ఎ, బి, సి, డి
3) డి, సి, బి, ఎ 4) బి, ఎ, డి, సి

**32. కింది వాటిని జతపరచండి.**

| అంశం | సంవత్సరం |
|---|---|
| ఎ. 6 సూత్రాల పథకం | 1. 2001 |
| బి. జీవో నంబర్ 610 | 2. 2006 |
| సి. తెలంగాణ యూనివర్సిటీ | 3. 1985 |
| డి. గిర్‌గ్లానీ కమిషన్ | 4. 1973 |

1) ఎ–1, బి–2, సి–3, డి–4
2) ఎ–4, బి–3, సి–2, డి–1
3) ఎ–3, బి–4, సి–1, డి–2
4) ఎ–2, బి–1, సి–4, డి–3

**33. గిర్‌గ్లానీ కమిషన్ నియమించిన ఉద్దేశం?**

1) జోనల్ పద్ధతి అమలు తీరును పరిశీలించడం
2) 8 సూత్రాల ఫార్ములా అమలు తీరు పరిశీలించడం
3) 6 సూత్రాల ఫార్ములా అమలు తీరును పరిశీలించడం
4) జీవో నంబర్ 610 అమలు తీరును పరిశీలించడం

**34. తెలంగాణ ఉద్యమ కాలం నాటి కింది రోజులను వరుసక్రమంలో అమర్చండి.**

ఎ. తెలంగాణ హామీల దినం
బి. తెలంగాణ వంచన దినం
సి. తెలంగాణ కోరికల దినం
డి. తెలంగాణ పతాక దినం

1) డి, సి, బి, ఎ 2) ఎ, బి, సి, డి
3) బి, డి, ఎ, సి 4) సి, ఎ, డి, బి

**35. కింది వాటిని జతపరచండి.**

| సంస్థలు | వ్యక్తులు |
|---|---|
| ఎ. తెలంగాణ రక్షణల సమితి | 1. టీ పురుషోత్తమ రావు |
| బి. తెలంగాణ ప్రాంతీయ సమితి | 2. కొలిశెట్టి రామదాసు |
| సి. కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ ఎంప్లాయీస్ యూనియన్ | 3. పీవీ గిరి |
| డి. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ | 4. కేఆర్ అమోస్ |

1) ఎ–2, బి–4, సి–3, డి–1
2) ఎ–1, బి–2, సి–3, డి–4
3) ఎ–4, బి–3, సి–2, డి–1
4) ఎ–3, బి–1, సి–4, డి–2

**36. కింది వాటిని జతపరచండి.**

| ప్రాజెక్టులు | కాలువలు |
|---|---|
| ఎ. నిజాం సాగర్ ప్రాజెక్ట్ | 1. కాకతీయ కాలువ |
| బి. శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ | 2. ఫతే నగర్ కాలువ |
| సి. నాగార్జున సాగర్ ప్రాజెక్టు | 3. ఎలిమినేటి మాధవరెడ్డి కాలువ |
| డి. శ్రీశైలం ప్రాజెక్ట్ | 4. లాల్ బహదూర్ శాస్త్రి కాలువ |

1) ఎ–3, బి–2, సి–4, డి–1
2) ఎ–4, బి–3, సి–2, డి–1
3) ఎ–1, బి–2, సి–3, డి–4
4) ఎ–2, బి–1, సి–4, డి–3

**37. తెలంగాణకు జరిగిన అన్యాయాలపై ముద్రించిన తొలి పుస్తకంగా దేన్ని గుర్తించవచ్చు?**

1) తెలంగాణ రాష్ట్రం ఒక డిమాండ్
2) తెలంగాణ రాష్ట్రోదయం
3) వొడువని ముచ్చట
4) తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ ఇన్వెస్టిగేషన్ ఫోకస్

**38. కింది పేర్కొన్న ప్రాజెక్టులు, అవి నిర్మించిన సంవత్సరాలను జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. అలీ సాగర్ ప్రాజెక్ట్ | 1. 1931 |
| బి. డిండి ప్రాజెక్ట్ | 2. 1943 |
| సి. జూరాల ప్రాజెక్ట్ | 3. 1985 |
| డి. మిడ్ మానేరు ప్రాజెక్ట్ | 4. 2005 |

1) ఎ–4, బి–3, సి–2, డి–1
2) ఎ–2, బి–4, సి–1, డి–3
3) ఎ–3, బి–1, సి–4, డి–2
4) ఎ–1, బి–2, సి–3, డి–4

**39. కింది వాటిలో నిజాం కాలంలో నిర్మించని ప్రాజెక్ట్ ఏది?**

1) డిండి 2) వైరా
3) పాలేరు 4) శ్రీరాం సాగర్

**40. కింది వాటిలో ఏ సభకు తెలంగాణకు మద్దతుగా శిబు సోరెన్, రామ్ విలాస్ పాశ్వాన్, మేధా పాట్కర్ హాజరయ్యారు?**

1) ప్రజాగర్జన సభ – ఖమ్మం
2) తెలంగాణ గర్జన సభ – సికింద్రాబాద్
3) సింహ గర్జన సభ – కరీంనగర్
4) శంఖారావ సభ – వికారాబాద్

**41. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**

ఎ. ట్యాంక్‌బండ్‌పై 33 మంది వైతాళికుల విగ్రహాలు ఉన్నాయి
బి. వీటిలో 8 మాత్రమే తెలంగాణ వారివి
సి. మిలియన్ మార్చ్ సందర్భంగా 16 విగ్రహాలను ఉద్యమకారులు ధ్వంసం చేశారు
డి. 2012లో కుమ్రం భీం విగ్రహాన్ని ఏర్పాటు చేశారు

1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, సి, డి 4) పైవన్నీ సరైనవే

**42. తెలంగాణ తల్లి విగ్రహం రూపకల్పనలో సంబంధం లేని వ్యక్తిని గుర్తించండి.**

1) ఆచార్య గంగాధర్
2) బీఎస్ రాములు
3) పసునూరి దయాకర్
4) సుద్దాల అశోక్‌తేజ

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 24.2 | 25.1 | 26.3 | 27.4 |
| 28.4 | 29.4 | 30.3 | 31.3 |
| 32.2 | 33.4 | 34.2 | 35.2 |
| 36.4 | 37.4 | 38.4 | 39.4 |
| 40.2 | 41.4 | 42.4 | |

డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్

